జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
ఆదివారం 12, జనవరి 2025 పేజీలు 9



## రైతుల జీవితాలతో రేవంత్ సర్కార్ చెలగాటం



2లో..

# ఎన్ఎస్ఆర్ స్కూల్లో వార్షికోత్సవం





### ఎంతో మంది విద్యార్థులకు దిక్సూచి ఎన్ఎస్ఆర్
### ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే నాగరాజు, నైనా జైస్వాల్, అరుణ్‌రావు

దామెర, జనవరి 11, ప్రజా జ్యోతి.. హనుమకొండ ప్రధాన దారిలోని కొత్తపేట క్రాస్ ఎన్ఎస్ఆర్ పాఠశాల వార్షికోత్సవం అంగరంగ వైభవంగా పాఠశాల చైర్మన్ సంపత్ రావు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, ఇంటర్నేషనల్ టేబుల్ టెన్నిస్ ప్లేయర్ నైనా జైస్వాల్, ఇంటర్నేషనల్ ఛాంపియన్ అరుణ్, పాల్గొన్నారు. తొలుత విద్యార్థుల మార్చ్ ఫాస్ట్ నడుమ పాఠశాలకు చేరుకున్న ఎమ్మెల్యే నాగరాజుకి యాజమాన్యం వారు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికి అనంతరం విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు.

2లో..

## సరస్వతి పుష్కర ఏర్పాట్లపై మంత్రి

2లో..



భూపాలపల్లి బ్యూరో జనవరి 11 (ప్రజా జ్యోతి)
భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వర ముక్తీశ్వర ఆలయం, గోదావరి సంగమ తీరంలోని సరస్వతి పుష్కర ఏర్పాట్లపై రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మే 15 నుంచి 26 వ తేదీ వరకు నిర్వహించనున్న సరస్వతి నది అంతర్వాహిని పుష్కరాల ఏర్పాట్ల పనులను సమీక్షించేందుకు శనివారం డా బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమావేశంలో ఆయన అధికారులనుద్దేశించి మాట్లాడారు.

## ఆన్ లైన్ బెట్టింగ్‌తో యువకుడి ఆత్మహత్య

### గుండె పగిలేలా రోదిస్తున్న కుటుంబ సభ్యులు
### ఆన్లైన్ మోసాలపై యువకులు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారుల సూచనలు

వర్ధన్నపేట జనవరి 11 (ప్రజా జ్యోతి):
ఆన్ లైన్ గేమ్ లకు అలవాటు పడి అనేకమంది యువకులు అర్ధాంతరంగా ప్రాణాలు కోల్పోతున్నారు తాజాగా వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో లైశెట్టి రాజు అనే 26 సం ,, ఆన్ లైన్ గేమ్స్ కు అలవాటు పడి దాదాపు 40 లక్షల వరకు పోగొట్టుకున్నట్లు స్థానికులు తెలిపారు. కూరగాయలు పాల వ్యాపారం చేసుకునే తల్లిదండ్రులకు కుమారుడు ఈ విధంగా అలవాటు పడి అర్ధాంతరంగా మృతి చెందడంతో గుండె పగిలేలా రోదిస్తున్నారు.



2లో..

# రైతుల జీవితాలతో రేవంత్ సర్కార్ చెలగాటం





**నష్టపరిహారం చెల్లించి పనులు పునః ప్రారంభించాలి**
**మాజీ స్పీకర్ మధుసూదనా చారి**

**భూపాలపల్లి బ్యూరో జనవరి 11 (ప్రజా జ్యోతి)**

రైతుల జీవితాలతో రేవంత్ సర్కార్ చెలగాటం ఆడుతుందని నష్టపరిహారం చెల్లించిన తర్వాతే కెనాల్ పనులను పున ప్రారంభించాలని మాజీ స్పీకర్ మధుసూదనా చారి అన్నారు. శనివారం రోజున మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ తో కలిసి చిన్న కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా చేపట్టిన కెనాల్ పనులతో తమకు అన్యాయం జరుగుతుందని ఆందోళన చేస్తున్న రైతులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మహాదేవపూర్ ప్రాంత రైతులు ఏం పాపం చేశారని తమకు నష్టపరిహారం అందలేదని అన్యాయం జరుగుతోందని మొరపెట్టుకుంటే పోలీసులతో ఇంత దౌర్జన్యం చేస్తారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. రైతులు ఆందోళనలు చేసే పరిస్థితికి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సింది పోయి ముఖ్యమంత్రి ఈ ప్రాంత మంత్రి నియంతృత్వ వైఖరి కొనసాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పిన మంథని ఎమ్మెల్యే మంత్రి శ్రీధర్ బాబు ఆ విషయంలో విఫలమయ్యారని పుట్ట మధుకర్ ఎద్దేవా చేశారు. ఆనాడు పెద్ద కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం తక్కువ వస్తుందని ఎక్కువ ఇప్పిస్తామంటూ మేనిఫెస్టోలో చెప్పిందని కానీ ఈనాడు చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అసలు పరిహారం అందలేదని రైతులు మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా రైతులకు పూర్తిస్థాయిలో పరిహారం ఇప్పించిన తరువాతనే పనులు చేయాలని ఆయన స్పష్టం చేశారు.

# ఆన్ లైన్ బెట్టింగ్‌తో యువకుడి ఆత్మహత్య

మొదటి పేజీ తరువాయి

తండ్రి కన్న కొడుకును కాదనుకోలేక ఊళ్లోనే దాదాపు 15 లక్షల వరకు అప్పులు చేశాడు. అయినా కొడుకు ఆన్ లైన్ గేమ్స్ కు బానిసయ్యి డబ్బుల కోసం గత కొంత కాలంగా వేధిస్తున్నాడు. రెండు రోజుల ముందు కూడా లక్ష రూపాయలు ఇవ్వగా అవి కూడా పోగొట్టుకున్న రాజు. మరో 4లక్షలు ఇవ్వాలని లేదంటే తనకు ఆత్మహత్య శరణమని చెప్పడంతో తల్లిదండ్రులు దిక్కుతోచక మనోవేదన ఆందోళనకు గురయ్యారు. ఈ క్రమంలోనే కొడుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడంతో ఆ కుటుంబం ఆన్లైన్ గేమ్ బాధిత కుటుంబం గా మారింది తెలిసినవారందరి దగ్గరా అప్పులు చేయడంతో మళ్లీ అప్పు పుట్టడం లేదని కొడుకుకు నచ్చజెప్పే



ప్రయత్నం చేశారు. కుటుంబసభ్యులు. ఆన్ లైన్ ఆటలకు బానిసైన రాజు శనివారం ఉరి వేసుకుని మృతి చెందాడు. రోజు మాదిరిగా ఉదయం నిత్యం పాల ప్యాకెట్లు గ్రామంలో ఇంటింటికి వేసి ఉపాధి పొందే రాజు ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు రాజు సెల్ ఫోన్ ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం తరలించారు.

# ఎన్ఎస్ఆర్ స్కూల్లో వార్షికోత్సవం

మొదటి పేజీ తరువాయి

తొలుత విద్యార్థుల మార్చ్ ఫాస్ట్ నడుమ పాఠశాలకు చేరుకున్న ఎమ్మెల్యే నాగరాజుకి యాజమాన్యం వారు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికి అనంతరం విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే చైర్మన్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. స్కూల్ చైర్మన్ డైరెక్టర్లు ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజుని బహుమతి ప్రధానం చేసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు, నైనా జైస్వాల్ , అరుణ్, పాఠశాల చైర్మన్ సంపత్ రావులు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకై పాఠశాలలు ముఖ్య భూమిక పోషిస్తాయని ఎన్ఎస్ఆర్ పాఠశాలలో ఎంతోమంది విద్యార్థులు చదివి ఉన్నత లక్ష్యాలు సాధించారని గుర్తు చేశారు. ఈరోజులలో తల్లిదండ్రులు విద్యార్థులతో సమయం కేటాయించి వారికి మార్గదర్శకులుగా ఉండాలని కోరారు. తల్లిదండ్రులు విద్యార్థులు మొబైల్ ఫోన్లకు బానిసలుగా కాకుండా అవసరానికి వాడుకునే విధంగా ఉపయోగించుకోవాలని కోరారు. ప్రతి ఒక్క విద్యార్థి రాబోయే రోజుల్లో ఒక మార్గదర్శకులుగా ఎదగాలని విద్యార్థులు ఒక శక్తిగా ఎదగాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






## రెడ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**రెడ్ స్టార్ యూత్ ఏర్పాటు చేసిన రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో తలసేమియా పిల్లల కొరకు బ్లడ్ డొనేషన్ క్యాంప్**

**తలసేమియా పిల్లల కొరకు బ్లడ్ డొనేషన్ క్యాంప్**

**ముఖ్య అతిధులుగా హాజరు కానున్న జిల్లా ఎస్పీ, డీఎస్పీ**

**కరోనా కష్ట కాలం లోనే రెడ్ స్టార్ బ్లడ్ క్లబ్ కు శ్రీకారం చుట్టిన పినిరెడ్డి గూడెం యువత**

**యువత కు ఆదర్శంగా నిలుస్తూ ... రక్తదానం చేస్తూ ప్రాణదాతలు గా స్ఫూర్తినిస్తున్న పినిరెడ్డిగూడెం రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ సభ్యులు**

**గార్ల,జనవరి 11 (ప్రజా జ్యోతి):** గార్ల మండల కేంద్రము బస్టాండ్ ప్రాంగణం లో జనవరి 12న ఉదయం 10 గంటల కు తలసేమియా పిల్లలకు బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క రక్తదాన శిబిరం గురించి రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ కన్వీనర్ చింత కొండ(శ్రా)వు, కో కన్వీనర్ వంగూరి ప్రణయ్ మాట్లాడుతూ మహబూబాద్ జిల్లా, గార్ల మండలం, మారుమూల గ్రామమైన పినిరెడ్డిగూడెం గ్రామంలో ప్రపంచమంతా కరోనా తాండవిస్తున్న సమయంలో బయటికి వెళ్ళాలంటే భయపడుతూ తల్లి,బిడ్డ ఒకరిగురించి ఒకరు ఆలోచించుకోలేని పరిస్థితుల్లో కూడా ధైర్యం చేసి కొందరికైనా సహాయం చేయాలనే ఉద్దేశంతో 2020 సంక్రాంతి పండుగ రోజు "రెడ్ స్టార్ యూత్" ఆధ్వర్యంలో పినిరెడ్డిగూడెం గ్రామంలో డాక్టర్లు, గ్రామ పెద్దల సహకారంతో మహనీయులు భగత్ సింగ్, చేగువేరా స్ఫూర్తిలో తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడైనా, ఎప్పుడైనా అనే నినాదంతో జనవరి14న "రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్" ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పటి వరకు ఎవరి వద్ద ఒక్క రూపాయి కూడా ఆశించకుండా స్వంత ఖర్చులతో కరోనా రోగులకు గర్భిణీలకు, తలసేమియా పిల్లలకు, యాక్సిడెంట్ కేసులు, వివిధ రకాల ఆపరేషన్స్ వంటి అత్యవసర పరిస్థితుల్లో బ్లడ్, ప్లాస్మ, ప్లేట్లెట్స్ లను 687మందికి రక్తం ఇవ్వడం ఇప్పించి వారి ప్రాణాలను కాపాడటం జరిగింది. ప్రారంభించిందే తడువుగా వెనుతిరిగి చూడకుండా అవకాశం ఉన్న ప్రతీచోట అన్ని జిల్లాల వాలంటీర్స్ శక్తి వంచన లేకుండా కృషి చేసి, బ్లడ్ ఏర్పాటు చేసే ప్రయత్నం చేశాము. తెలంగాణ రాష్ట్రమే కాదు, ఆంధ్రప్రదేశ్, దేశ రాజధాని అయిన ఢిల్లీలో కూడా బ్లడ్ ఇప్పించగలిగామని సగర్వంగా తెలియజేస్తున్నాము మాతో పాటు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపినారు. ఈ యొక్క రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ప్రారంభించి 5సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2025 జనవరి 12న ఉదయం 10 గంటలకు,గార్ల బస్టాండ్ సెంటర్లో "రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ 5 సంవత్సరాల వార్షికోత్సవం సందర్భంగా తలసేమియా పిల్లలకు "బ్లడ్ డొనేషన్ క్యాంప్" నిర్వహించడం జరుగుతుంది.

## సరస్వతి పుష్కర ఏర్పాట్లపై మంత్రి సమీక్ష సమావేశం

మొదటి పేజీ తరువాయి

మే 15 నుంచి 26 వ తేదీ వరకు నిర్వహించనున్న సరస్వతి నది అంతర్వాహిని పుష్కరాల ఏర్పాట్ల పనులను సమీక్షించేందుకు శనివారం డా బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమావేశంలో ఆయన అధికారులనుద్దేశించి మాట్లాడారు. పర్వదినాల సందర్భంగా చేసే ఏర్పాట్లలాగా కాకుండా శాశ్వత ప్రాతిపదికన నిర్మాణాలన్నిటిని అత్యాధునిక వసతులతో కళాత్మకంగా రూపొందిచాలని ఆదేశించారు. సరస్వతి పుష్కరాలు దేశంలో మరెక్కడా జరగవని, కాళేశ్వరం సంగమ స్థలంలో మాత్రమే వందల ఏళ్లుగా నిర్వహిస్తున్నారని ఆయన వెల్లడించారు. పుష్కరాల ఏర్పాట్లు, స్నాన ఘట్టాల ఆధునీకరణ, పారిశుద్ధ్య పనుల కోసం కేటాయించిన రూ.25 కోట్ల నిధులను సద్వినియోగం చేసి కాళేశ్వరం ప్రతిష్ఠ నలుదిశలా వ్యాపించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. పుష్కరాల నిర్వహణ కోసం ప్రత్యేక టాస్క్ ఫోర్స్ టీము ను ఏర్పాటు చేయాలని సూచించారు. హెలికాప్టర్ జాయ్ రైడ్ల కోసం హెలిపాడ్లకు మరమ్మతులు చేసి మూడు హెలిప్యాడ్స్ సిద్ధం చేయాలని తెలిపారు. కాళేశ్వరంలోని ఆర్టీసి బస్ స్టేషన్ ఉన్న ప్రదేశంలో అత్యాధునిక, ఆకర్షణీయమైన మోడల్ బస్ స్టేషన్ తయారు చేయాలని తెలిపారు. అత్యాధునిక వీధి దీపాలు, ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేయాలని, వీటి ఏర్పాటు కోసం రూ.62 లక్షల నిధులు ఇప్పటికే విడుదలయ్యాయని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, దేవాదాయ కమిషనర్ ఇ.శ్రీధర్, జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు, ఎస్ ఈ దుర్గాప్రసాద్, టూరిజం ఎండీ ప్రకాశ్ రెడ్డి, ట్రాన్స్ కో ఎస్ ఈ మల్సూర్ నాయక్, ఆర్ డబ్ల్యు ఎస్ ఇఇ నిర్మల, డిపిఓ నారాయణరావు, ఇరిగేషన్ ఇఇ తిరుపతి, డిపిఆర్వో శీలం శ్రీనివాసరావు, కాళేశ్వరం ఇఓ మారుతి, భూపాలపల్లి ఆర్టీసీ డివిజనల్ మేనేజర్, డిఎం ఇందు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి పాలాభిషేకం చేసిన నేతన్నలు

**టేకుమట్ల జనవరి 11 ప్రజాజ్యోతి న్యూస్**

టిపిసిసి చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు గూడూరు శ్రీనివాస్,వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకన్న పిలుపుమేరకు టేకుమట్ల మండల చేనేత సహకార సంఘం అధ్యక్షులు మాచర్ల మహేందర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి చేనేత కార్మికులు పాలాభిషేకం ఏర్పాటు చేయగా. ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం అధ్యక్షులు ఆడెపు సంపత్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి తెలంగాణ నేతన్న పొదుపు పథకం,నేతన్న భరోసా పథకం,భద్రతా పథకం, జీవో నంబర్ 3 ద్వారా 163 కోట్ల రూపాయల నిధులు విడుదల చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు.చేనేత కార్మికులకు ఇంత మంచిపథకాలు ప్రకటించినందుకు ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి,చేనేతశాఖ మంత్రివర్యులు తుమ్మల



నాగేశ్వరరావుకు, చేనేత కమిషనర్ శైలజ రామయ్యర్ కు,స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కి తెలంగాణ చేనేత కార్మికులపక్షానప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండల చేనేత సంఘం నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సంగెం బీజేపీ కొత్త దళపతి దామెరుప్పుల చంద్రమౌళి..!

**– బిజెపిలో నూతన ఉత్తేజం..నూతన అధ్యక్షుడిగా యువ కెరటం**

**– పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తా చంద్రమౌళి...**



**సంగెం,(ప్రజాజ్యోతి):** సంగెం మండల బీజేపీ నూతన అధ్యక్షులుగా మొండ్రాయి గ్రామానికి చెందిన యువనాయకుడు బిసి ముద్దుబిడ్డ దామెరుప్పుల చంద్రమౌళి(సి.యం)ను హనుమకొండ జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి పెద్దోళ్ల గంగారెడ్డి బిజెపి సంగెం మండల నూతన అధ్యక్షులుగా చంద్రమౌళిని ప్రకటించారు. చంద్రమౌళి గతంలో గ్రామ పార్టీ అధ్యక్షుడిగా,మండల పార్టీ ఉపాధ్యక్షుడిగా,జిల్లా ఉపాధ్యక్షుడిగా,బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎనలేని సేవలు చేసి బీజేపీ పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేశారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ..నా పై నమ్మకంతో నేను చేసిన కృషికి గుర్తింపుగా సంగెం మండల అధ్యక్షుడిగా బాధ్యతలు ఇచ్చినందుకు పార్టీ జిల్లా,రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని,అందరి సహకారంతో బీజేపీ పార్టీని గ్రామ స్థాయి నుండి మండల,జిల్లా,రాష్ట్ర స్థాయి వరకు బలోపేతం చేసి రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చే వరకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం జిల్లా మండల గ్రామ నాయకులు సియం ను ఘనముగా సత్కరించి అభినందనలు తెలిపి శుభాకాంక్షలు తెలిపారు.

# పేదవారికి ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తాం

**– రేగొండ లో ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**రేగొండ జనవరి 11 ప్రజాజ్యోతి న్యూస్**

రాబోయే నాలుగేళ్లలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం చేపట్టినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం రోజున భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో రూ.5 లక్షలతో నిర్మించనున్న మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ నేతలతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం రైతు వేదికలో రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 23 మంది కళ్యాణలక్ష్మీ %d% షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.23,02,668 విలువ కలిగిన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూనియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేసి, అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ



ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న రూ. ఐదు లక్షలతో ఇంటి నిర్మాణం పూర్తవుతుందా అనే సందేహం ప్రజల్లో నెలకొన్న నేపథ్యంలో.. అట్టి సందేహాన్ని నివృతి చేసేందుకే ఈరోజు రూ.5 లక్షలతో ఇంటి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అవగాహన కల్పించనునట్లు ఎమ్మెల్యే . ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## 16వ డివిజన్ బీజేపీ కొత్త సారధి జాలిగాపు ప్రసన్న



**సంగెం,(ప్రజాజ్యోతి):** గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ బీజేపీ పార్టీ అధ్యక్షులుగా తెలంగాణ పోరాటంలో బీజేపీ తరుపున అను నిత్యం పోరాటం చేసిన ఉద్యమకారులారు జాలిగాపు ప్రసన్న ఎన్నికైనారు. ఈ ఎన్నికకు సహకరించిన బీజేపీ రాష్ట్ర నాయకత్వనికి జిల్లా నాయకులకు,భూత్ అధ్యక్షులకు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా ప్రసన్న మాట్లాడుతూ..తమ పైన నమ్మకంతో డివిజన్ అధ్యక్షులుగా ఎన్నికకు సహకరించిన పెద్దలకు హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు. రానున్న రోజుల్లో బీజేపీ అధికారంలోకి తీసుకురావడానికి అహర్నిశలు పని చేస్తానని తెలిపారు.

# మావోయిస్టు నేత మచ్చ సోమయ్య లొంగుబాటు

**సోమయ్య పై రూ. 8 లక్షల రివార్డు, వివరాలు వెల్లడించిన ఎస్పీ**

**భూపాలపల్లి బ్యూరో జనవరి 11 (ప్రజా జ్యోతి)**

గత 32 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు నేత మచ్చ సోమయ్య అలియాస్ సమ్మయ్య అలియాస్ సురేందర్ డి సి ఎస్ ఇంఛార్జి వ్యవసాయ విభాగం, సౌత్ బస్తర్ డివిసి, డి కె ఎస్ జెడ్ సి ఆఫ్ సీపీఐ మావోయిస్టు నేత జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఎదుట జిల్లా పోలీసు కార్యాలయంలో లొంగిపోయారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ మచ్చ సోమయ్య జయశంకర్ భూపాలపల్లి జిల్లా, భూపాలపల్లి మండలం, పంబాపూర్ గ్రామానికి చెందినవాడని జిల్లా కమిటీ సెక్రటరీ ర్యాంక్ డి సి ఎస్ ఇంచార్జ్ ఆఫ్ అగ్రికల్చరల్ వింగ్, సౌత్ బస్తర్ డివిసి, డి కె ఎస్ జెడ్ సి ఆఫ్ సిపిఐ మావోయిస్టు అని అప్పటి మహదేవ్‌పూర్ ఏరియా కమిటీ సెక్రటరీ గాలి ఆగయ్య అలియాస్ జనార్దన్ ప్రేరణాత్మక మాటలతో అతను ప్రభావితమయ్యాడనీ మరియు 1990 లో సిపిఐ యొక్క ఫ్రంటల్ ఆర్గనైజేషన్ అయిన రైతు కూలీ సంఘం ఆర్సీఎస్ లో చేరాడు 1992 లో భూపాలపల్లి పోలీసులు అరెస్టు చేశారు.జైలు నుండి విడుదలైన తర్వాత, అతను 1993 లో పెద్దారెడ్డి అలియాస్ వెంకన్న నేతృత్వంలోని మహదేవ్‌పూర్ ఏరియా కమిటీలో పార్టీ సభ్యునిగా సిపిఐ లో చేరాడు. 1995 లో ఏరియా కమిటీ మెంబర్ ఏ సీఎం గా పదోన్నతి పొందారు. 1998లో మహదేవ్‌పూర్ ఏరియా కమిటీ లో కూకాటి వెంకటి అలియాస్ రమేష్ అలియాస్ వికాస్ నేతృత్వంలో డిప్యూటీ కమాండర్‌గా పనిచేశారు. ఉత్తర తెలంగాణలో అణచివేత కారణంగా, 2007 లో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని దండకారణ్యం కు తమ షెల్టర్ జోన్ గా మారారు. సిపిఐ మావోయిస్ట్ సంస్థలో కొనసాగడానికి అతని ఆరోగ్యం సహకరించనందున, నవంబర్ 2023 నెలలో, ఆరోగ్య సమస్యలు మరియు వృద్ధాప్యం కారణంగా లొంగిపోవడానికి ఎర్రాల్, ఎస్ జెడ్ సి ఎం, సౌత్ బస్తర్ డివిసి ఇన్‌చార్జిని అనుమతి కోరారు. ఎర్రాల్, ఎస్ జెడ్ సి ఎం అదే ప్రతిపాదనను కేంద్ర కమిటీ కి పంపింది. అప్పుడు కేంద్ర కమిటీ లొంగిపోవడానికి సానుకూలంగా స్పందించగా తెలంగాణ ప్రభుత్వ పునరావాస పథకాల వైపు ఆకర్షితుడైయినాడు కేడర్‌ను అప్పగించడం తన కుటుంబ సభ్యులతో మంచి ఆరోగ్యంతో ప్రశాంతమైన జీవితాన్ని గడపడ%శీ% కోసం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే సమక్షంలో లొంగిపోయినారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ బోనాల కిషన్, భూపాలపల్లి డీఎస్పీ ఏ. సంపత్ రావు, భూపాలపల్లి ఎస్సై సుధాకర్ పాల్గొన్నారు.





## మాదిగ కళాకారుల బస్సు యాత్రను విజయవంతం చేయండి

**మంగపేట,జనవరి11(ప్రజా జ్యోతి):** మంగపేట మండలంలో ఎంఆర్పీఎస్, యంఎస్పి అనుబంధ సంఘాల ఈసంపెల్లి సురేందర్ మాదిగ అధ్యక్షతన సమావేశం నిర్వహించగఎంపెల్లి శంకర్ మాదిగ మండల ఇన్చార్జి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈ రోజు జరిగే మాదిగల కళాకారుల బస్సు యాత్ర మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిగా ములుగు జిల్లా మంగపేట మండలంలోని ప్రారంభం గానున్న సందర్భంగా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ చేయాలని ఫిబ్రవరి 7న వేయి గొంతులు లక్ష డబ్బులతో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మాదిగలు హైదరాబాద్ నడి బొడ్డున దప్పు కొట్టి దండోరావేసి రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని మాదిగ పల్లెలకు వస్తున్న మాదిగ కళాకారుల బస్సు యాత్రను విజయవంతం చేయాలనివారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంఆర్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగ్గిల్ల సురేష్ మాదిగ జిల్లా నాయకులు మరియు పరికి శ్రీను మాదిగ,గాజర్ల రాజు మాదిగ,యాసం హరీష్ మాదిగ,నైరపు కేశవులు మాదిగ,ఎమ్మెస్ పి జిల్లానాయకులు జర్నలిస్టుల సంఘం జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సెంట్ మేరీ హై స్కూల్ లో సంక్రాంతి ముందస్తు సంబరాలు





ప్రిన్సిపాల్ సి. బి. పాల్.

**రాయపర్తి, జనవరి 11, ప్రజా జ్యోతి.**

మండలంలోని కాట్రపల్లి గ్రామంలో శనివారం సెయింట్ మేరీ హై స్కూల్ లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముందస్తుగా సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పిల్లలచే హరిదాసులు, గంగిరెద్దులు వేషధారణలు, మరియు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ సి.బి.పాల్ ,డైరెక్టర్స్ రవీనా రాజ్ ,వెంకట రెడ్డి , వేముల రమేష్ , కే సోమన్న మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు రమేష్ ,బాబు తామస్, సుజాత, శైలజ, సరస్వతి, సుమలత, రాణి, పీ ఈ టి శైలజ మొదలగు వారు పాల్గొన్నారు.

## క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం

**– విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలి**

**– మరిపెడ సబ్ ఇన్స్పెక్టర్ సతీష్**

**మరిపెడ,జనవరి11(ప్రజాజ్యోతి)**

క్రీడలు మానసిక ఉల్లాసానికి,శారీరక దారుఢ్యానికి దోహదపడతాయని సబ్ ఇన్స్పెక్టర్ సతీష్ అన్నారు.శనివారం మరిపెడ మండలం గిరిపురం గ్రామంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించారు.ఈసందర్భంగా ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ..ప్రతి ఓటమి మరో గెలుపునకు నాంది పలుకుతుందని,పోటీల్లో ఓడిన వారు నిరుత్సాహం చెందకుండా రాబోయే ఆటల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో బహుమతుల దాతలు పివిఆర్ఎన్ శాస్త్రి,పరశు రాములు,పట్ల మల్లయ్య,సోమ శ్రీనివాస్, నిర్వాహకులు రమేష్,మహేందర్, పరశురాం,రామకృష్ణ,ప్రసాద్,ఉపేందర్, రాంబాబు,వంశీ, గ్రామస్తులు, యువకులు,క్రీడా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## పదవులు ఉన్నా లేకున్నా కాషాయం కోసం పని చెయ్యడమే ఏకైక లక్ష్యం

**పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్**

**భీమదేవరపల్లి జనవరి 11 ప్రజా జ్యోతి...**

పదవులు ఉన్నా లేకున్నా కాషాయం కోసం పనిచేస్తాను అని బిజెపి మండల మాజీ అధ్యక్షులు పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ అన్నారు .మాజీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ బిజెపి పార్టీలో 2020 నుండి 2025 జనవరి 8.వరకు భీమదేవరపల్లి మండల పార్టీ అధ్యక్షుడు గా అవకాశం కల్పించి కష్టపడి పనిచేసేలా ప్రోత్సహించిన రాష్ట్ర, జిల్లా, పార్లమెంట్, అసెంబ్లీ, పార్టీ నాయకత్వానికి. పార్టీ బలోపేతం చేసేందుకు నాకు తోడుగా అండగా నిలబడి సహకారాన్ని అందించిన భీమదేవరపల్లి మండల ప్రతి కాషాయ కార్యకర్తలకు నాయకులకు మండలంలోని 24 గ్రామాలలో గ్రామాల ప్రజలకు , పార్టీ ప్రోగ్రాం పబ్లిష్ చేసి మరింత కష్టపడేలా సపోర్ట్ అందించిన పాత్రికేయ మిత్రులందరికీ శిరస్సువంచి నమస్కరిస్తూన్నాను అన్నారు. భారతీయ జనతా పార్టీ నాకు అతి చిన్నా వయస్సు లో అనేక పదవులు ప్రజలతరుపున రాష్ట్ర ప్రభుత్వలపై మొండి వైఖరిని సృష్టించడం గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో 4 రోజులపాటు జైలు జీవితాన్ని అనుభవించడం. ఇప్పటి వరకు 8 కేసులను అనుభవిస్తూ. ప్రపంచ నాయకుడు భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ని వేములవాడ లో కలువడం కూడా నా జన్మ సార్ధకం అయింది అని భావిస్తున్నాను. కాషాయ కార్యకర్తగా నా వంతు బాధ్యతను భీమదేవరపల్లి మండల ప్రజలకు సేవలు అందిస్తానని తెలియజేశారు.



## బీజేపీ దామెర మండల అధ్యక్షుడిగా 'వేల్పుల రాజ్ కుమార్'

**దామెర, జనవరి 11, ప్రజాజ్యోతి:**

భారతీయ జనతా పార్టీ దామెర మండలం నూతన అధ్యక్షుడిగా దామెర గ్రామానికి చెందిన వేల్పుల రాజ్ కుమార్ ను నియమించారు. గత 15 సంవత్సరాలుగా పార్టీ సిద్ధాంతాన్ని నమ్ముకొని వివిధ హోదాలలో ఉమ్మడి జిల్లా యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా మరియు గత స్థానిక ఎన్నికల్లో బిజెపి జెడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేయడం మైనది . ప్రస్తుతం దామెర వార్డ్ మెంబర్ గా, మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా చేసిన సేవలను గుర్తించి దామెర మండల పార్టీ అధ్యక్షుడిగా నియమించడం జరిగింది. ఈ నియామకానికి సహకరించిన జిల్లా ఎన్నికల అధికారి పెద్దోళ్ల గంగారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు మందు ఐలయ్య, కన్నబోయిన రాజయ్య యాదవ్, జిల్లా బిజెపి నాయకులు గురిజాల శ్రీరామ్ రెడ్డి, కొండి జితేందర్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు జంగిలి నాగరాజు మరియు మండలంలోని బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని పార్టీ బలోపేతానికి , పార్టీ సూచించిన ఆదేశాల మేరకు అందరితో కలిసి పనిచేస్తానని రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో దామెర మండలంలో గ్రామ గ్రామాన భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు.





## త్రికూటేశ్వర ఆలయానికి 200 సిమెంట్ బస్తాలు అందజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

**భీమదేవరపల్లి జనవరి 11 ప్రజా జ్యోతి..** త్రికూటేశ్వర ఆలయానికి 200 సిమెంట్ బస్తాలు అందజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్. మంత్రి తన తండ్రి పొన్నం సత్తయ్య గౌడ్ జ్ఞాపకర్థం త్రికుటేశ్వర ఆలయ అభివృద్ధికి సిమెంట్ బస్తాలు పంపిన మంత్రి పొన్నం ప్రభాకర్. మండలంలోని ముత్తారం గ్రామంలో వున్నటువంటి ప్రాచీన దేవాలయం త్రికూటేశ్వర ఆలయ అభివృద్ధికి తన వంతుగా తోడ్పాటు నీ అందిస్తానని శాసనసభ ఎన్నికల ముందు పొన్నం ప్రభాకర్ ఆలయాన్ని దర్శించుకొని మాట ఇవ్వడం జరిగింది.ఇచ్చిన మాటను గుర్తు చేస్తూ నిర్మాణ దశలో గుడి కి సిమెంట్ బస్తాలు అవసరం కాగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్తరం, ముస్తాఫపూర్ మాజీ ఎంపీటీసీ బొక్కల ప్రవంతి మంత్రి దృష్టికి తెలుసుకువెళ్ళగా వెంటనే స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ 200 ల సిమెంట్ బస్తాలను తన తండ్రి పొన్నం సత్తయ్య గౌడ్ జ్ఞాపకార్థం అందజేస్తానని తెలిపి సిమెంట్ బస్తాలను ఆలయానికి అందివ్వడం జరిగింది. సంక్షేమ పథకాలను అందిస్తూ,ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం పొన్నం ప్రభాకర్ గౌడ్ తండ్రి పొన్నం సత్తయ్య గౌడ్ జ్ఞాపకార్థం సిమెంట్ బస్తాలను అందజేసి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న పొన్నం ప్రభాకర్ కి గ్రామస్తులు,భక్తులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోలుగూరి రాజు , అదర్ రవి , చిదురాల స్వరూప ,మాజీ ఎంపీటీసీ బొక్కల ప్రవంతి, జైపాల్ రెడ్డి,త్రికూటేశ్వర ఆలయ చైర్మన్ ఏనుగు సురేందర్ రెడ్డి,ఏనుగు కోటి , శంకర్ , లింగయ్య , యాకూబ్,చిదురాల సురేష్ , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల అనిల్ కాంగ్రెస్ నాయకులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షునిగా 'శ్రీకాంత్ రెడ్డి'

**హర్షం వ్యక్తం చేసిన మండల నాయకులు**

**ఆత్మకూరు, జనవరి 11, ప్రజాజ్యోతి:** బిజెపి ఆత్మకూరు మండల అధ్యక్షునిగా ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి ని నియమిస్తూ జిల్లా ఎన్నికల అధికారి పెద్దోళ్ల గంగారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి, నియమకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి రావు పద్మక్కగారికి, పరకాల కంటెస్టడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావుగారికి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ గారికి, కాచం గురు ప్రసాద్ గారికి, గుజ్జ సత్యనారాయణ రావు గారికి, జిల్లా ప్రధాన కార్యదర్శులు జయంతి లాల్ గారికి, కొండి జితేందర్ రెడ్డి గారికి, జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ గారికి, గురిజాల శ్రీరామ్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు. బిజెపి ఎదుగుదలకు అహర్నిశలు సహకరిస్తున్న బిజెపి ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులకు, వివిధ మోర్చాల అధ్యక్షులకు, మండల నాయకులకు జిల్లా నాయకులకు రాష్ట్ర నాయకులకు బిజెపి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన బాధ్యతను, అందరి సహాయ సహకారాలతో బిజెపి పార్టీ బలోపేతానికి శాయశక్తుల పాటుపడతానని తెలిపారు. నా పై నమ్మకం ఉంచి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. సాధారణ కార్యకర్తలకు కూడా పదవులు వస్తాయనడానికి ఇదే నిదర్శనం అన్నారు. మండలంలోని కార్యకర్తలు అందరికీ అందుబాటులో ఉండే రాష్ట్ర జిల్లా పార్టీ నాయకత్వం ఇచ్చే పిలుపుమేరకు పార్టీ కార్యక్రమాలు నిర్వహించి విజయవంతం చేస్తానని తెలియజేసారు.



# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

## యువత విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి – పెద్ది వెంకట్ నారాయణ గౌడ్

**భీమదేవరపల్లి జనవరి 11 ప్రజా జ్యోతి..**

యువత విద్యతోపాటు క్రీడల్లో ర్యాలీ రాణించాలని యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీల సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షుడు పెద్ది వెంకట్ నారాయణ గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని ములుకనూర్ గ్రామం లోని హై స్కూల్ గ్రౌండ్ లో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ జిల్లా వైస్ చైర్మన్, వసంత చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పెద్ది వెంకటనారాయణ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై టాస్ వేసి మొదటి మ్యాచ్ ను ప్రారంభించారు. వీరితోపాటు కొత్తకొండ దేవస్థానం చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కుల అనిల్, ఊసకోయిల ప్రకాష్, గజ్జల రమేష్ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా పెద్ది



వెంకటనారాయణ గౌడ్ మాట్లాడుతూ. గ్రామాల్లోని యువతలో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఆటలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. యువత విద్యతోపాటు క్రీడా రంగాల్లో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలిపారు. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగ యువతికి ఆర్థిక సహాయం అందించిన ఎస్ .ఆర్. ఆర్ .ఫౌండేషన్

**రాయపర్తి, జనవరి 11, ప్రజా జ్యోతి,**

మండల కేంద్రంలోని వికలాంగ యువతికి 25,000 రూపాయల ఆర్థిక సాయం అందించిన ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి. రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారం రాయపర్తి మండల కేంద్రంలో ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి విరాభిమాని, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు. ఎండీ .యూసఫ్ పెద్ద కుమార్తె కు ఆనారోగ్య పరిస్థితి రీత్యా 25,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఎస్ .ఆర్. ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి, ఈ సహాయంని వారి కుటుంబనికి అందించిన ఎస్.ఆర్.ఆర్ ప్రతినిధి, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ నాయక్,



మండల పార్టీ నాయకులు, ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు గజవెల్లి ప్రసాద్, ఆశ్రఫ్ పాషా, కోలా సంపత్, నేతవత్ శ్రీధర్,దేదావత్ ఉపేందర్, గట్టు ప్రవీణ్, కోట బిక్షపతి, ఎండి హుస్సేన్, సల్మాన్ పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# ఏకశిల ప్రైమ్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు





**దామెర, జనవరి 11, ప్రజాజ్యోతి:**

దామెరలోని ఏకశిల ప్రైమ్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు , ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి పతంగులు ఎగురవేస్తూ రకరకాల రంగవల్లులతో పాఠశాల ప్రాంగణంలో సందడి చేశారు. పాల పొంగులు, భోగి మంటలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏకశిల విద్యాసంస్థల డైరెక్టర్ భేతి కొండ రెడ్డి గారు మాట్లాడుతూ.. విద్యార్థులకు తల్లిదండ్రులకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన మన సంస్కృతి సాంప్రదాయాలను తరతరాలకు అందించడానికి వీలుంటుందని, ముఖ్యంగా విద్యార్థి దశలో ఇలాంటివి చాలా అవసరమని, వివిధ వేషాధారణలతో వచ్చిన విద్యార్థులను, రంగవల్లులు మరియు పతంగులు, పతంగులు ఎగరవేసే కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను , అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ మణికుమార్, స్టాఫ్ ఇన్చార్జి విజయ్ కుమార్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాలేశ్వర దేవస్థానం క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు

**కాళేశ్వరం జనవరి11(ప్రజాజ్యోతి)**

పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వర దేవస్థానం క్యాలెండర్ ని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు శనివారం ఆవిష్కరించారు. హైదరాబాద్ సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, కమిషనర్ శ్రీధర్, ఆర్ జె సి రామకృష్ణారావు, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, దేవస్థానం ఈవో మారుతి, సూపర్డెంట్ శ్రీనివాస్, ఉప ప్రధాన అర్చకుల పనకంటి ఫణీంద్ర శర్మ లు పాల్గొన్నారు.



# సంక్రాంతి పండుగ సమీపిస్తున్న వేళ ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి





**భీమదేవరపల్లి జనవరి 11 ప్రజా జ్యోతి....**

సంక్రాంతి పండుగ సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. శనివారం ముల్కనూర్ ఎస్సై సాయిబాబు ,వంగర ఎస్సై దివ్య మాట్లాడుతూ సంక్రాంతి పండుగ పురస్కరించుకొని మీ యొక్క సొంత ప్రాంతాలకి ప్రయాణమై వెళు తున్నప్పుడు జాగ్రత్తగా ఉండండి ముల్కనూర్, వంగర పోలీసులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్సైలు మాట్లాడుతూఇంట్లో విలువైన ఆభరణాలను జాగ్రత్తగా భద్రపరచుకోండి, అవసరమైతే లాకర్స్ లో ఉంచడం ఉత్తమం..ముఖ్యమైన పత్రాలను సెల్ ఫోన్లో కానీ, మెయిల్ ఐడి లో కానీ కాపీ చేసి ఉంచండి.. ఇంటికి తాళం వేసే క్రమంలో జాగ్రత్తలు వహించండి.. స్మార్ట్ లాక్స్ వినియోగించడం వల్ల ఇంట్లోకి దొంగలు రావడానికి ఆస్కారం ఉండదు.. సీసీ కెమెరాలు ఉపయోగించుకోవడం కూడా మీ ఇంట్లో దొంగతనం జరగకుండా దోహదపడతాయి.. ప్రయాణమై వెళు తున్నప్పుడు మీ ఒంటిపై ఉన్న ఆభరణాలు స్నాచింగ్ ల ద్వారా అపహరణ జరగకుండా జాగ్రత్తలు వహించండి.. మీయొక్క లగేజీ బ్యాగులలో డబ్బులు, విలువైన ఆభరణాలు ఉన్నప్పుడు దొంగలు మీ యొక్క దృష్టి మళ్లించే పనులు చేస్తారు గమనించాలి, అప్రమత్తంగా ఉండాలి..ప్రయాణాలు చేస్తూ బస్సులలో, రైళ్లలో నిద్రిస్తున్న సమయంలో మన వస్తువులు అపహరణకు గురయ్యే అవకాశాలు ఉంటాయి కనుక కుటుంబ సభ్యులు ఎవరైనా ఒకరు గమనించుకుంటూ ఉండాలి.. ప్రయాణమై ఊరు వెళుతున్నప్పుడు మన ఇంటి చుట్టుపక్కల వాళ్లకి సమాచారం అందించడం మంచిది..భద్రత,రక్షణ కల్పించడంలో పోలీసు శాఖ సేవలు ఎప్పుడు అందుబాటులోనే ఉంటాయి.. అయినప్పటికీ ప్రజలు వ్యక్తిగత బాధ్యత వహించడం చాలా అవసరం అన్నారు.

# సంకీర్తన మండలి శోభాయాత్రను విజయవంతం చేయాలి



**ఆత్మకూరు, జనవరి 11, ప్రజాజ్యోతి :**

30న హనుమకొండలో పబ్లిక్ గార్డెన్స్ నుండి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వరకు చిన్న జీయర్ స్వామి పర్యవేక్షణలో నిర్వహించనున్న సంకీర్తన మండలి శోభాయాత్రను విజయవంతం చేయాలని వికాస తరంగిణి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బచ్చు రాధాకృష్ణ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం వికాస తరంగిణి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కార్యక్రమం కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భక్తి మార్గంలో ప్రయాణిస్తున్న వివిధ సంప్రదాయాలకు చెందిన కళారూపాలను పరిరక్షించుకోవడం కోసం ఈ కార్యక్రమాన్ని చిన్న జీయర్ స్వామి నిర్వహిస్తున్నారని అన్నారు. భక్తి కళా సంఘాలను సంఘటితం చేయడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి బాధ్యులు ఆరుట్ల కేశవమూర్తి, ఆరుట్ల మాధవ మూర్తి, పోలు రాజేష్ కుమార్, నాగ బండి శివప్రసాద్, జనగాం సాంబయ్య, మునుకుంట్ల సతీష్ , పుష్పలీల తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం తేవాలి స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 11**



మాజీ ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి పార్టీకి పూర్వ వైభవం తేవాలనిస్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చెల్పూర్ లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తా చాటాలని అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచిన సంవత్సర కాలంలో అన్ని వర్గాల వారికి అన్యాయం జరుగుతుందని, రైతులకు, రైతుబంధు ఇవ్వడం లేదని, రుణమాఫీ చేయక రైతులను నట్టేట ముంచారని అలాగే ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని, విమర్శించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటేసే పరిస్థితి లేదని, ఏ ఎన్నికలు జరిగిన బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల తర్వాత గెలిచిన పార్టీకి ఒక సంవత్సరం సమయం ఇవ్వాలని ఇన్ని రోజులు ఓపికతో ఉన్నానని , ఇకపై నన్ను నమ్ముకున్న వాళ్లపై కేసులు పెడితే సహించేది లేదని, కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నాయకులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో అంటూ నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని అన్నారు. ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకురావాలని అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు మోతే కర్నాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు, మాజీ ఎంపీటీసీ చెన్నూరి రమాదేవి మధుకర్, మాజీ మార్కెట్ ఛైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహా రావు, మాజీ సొసైటీ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, చెల్పూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు అల్లూరి శ్రీనివాస్, మండల పార్టీ మహిళ అధ్యక్షురాలు మేకల రజిత, మాజీ ఉప సర్పంచ్ రజియా, నాయకులు దాసరి రవి, అరె సాంబరెడ్డి, రాందాస్ రాజు, హన్మంతరావు, చీటి శంకర్, పొన్నం రమేష్, విజయ, మోకిరాల తిరుపతి రావు, తోట శ్రీనివాస్, పిరాల దేవేందర్ రావు, రాజయ్య, నవీన్ రెడ్డి, ప్రసాద్, శ్రీనివాస రావు, ఆంజద్, దొగ్గేల సుధాకర్, యూత్ నాయకులు, చీటి కృష్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు క్రికెట్ కిట్లు అందజేసిన బిజెపి నాయకులు



**టేకుమట్ల జనవరి 11 ప్రజాజ్యోతి న్యూస్**

మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ గ్రామ యువకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ క్రీడాకారులకు బిజెపి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జీ దుగ్యాల రామ్ చందర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు గౌడ్ అంకుషాపూర్ యువకులకు, క్రీడాకారులకు క్రికెట్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, క్రీడాకారులు గెలుపు ఓటములను సహజంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు గ్రామస్తులు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జెన్ కోలికేటిపిపి టీఈఈ 1104 డైరీలిక్యాలెండర్‌లి ఆవిష్కరణలి

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 11**



చెల్పూర్ కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం కేటిపిపి లో శనివారం తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ అధ్యక్షులు ఊరుగొండ సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి జివిఎస్.కనకరాజు ల ఆధ్వర్యంలో 1104 యూనియన్ డైరీ క్యాలెండర్ లను కే టిపిపి సిఈ సిహెచ్ ప్రకాష్ ఎస్ ఈ లు ఐవిల్.కోటేశ్వర్ రావు. పీవీవీ. మురళీ మోహన్ వేంకటేశ్వర రావు రామకృష్ణ ముత్యాల రావుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెన్ కో ఉపాధ్యక్షులు వంగ. కుమారస్వామి. వర్కింగ్ ప్రెసిడెంట్ తుల. శ్రీనివాస్. కోశాధికారి సంపత్ కుమార్. అడిషనల్ సెక్రటరీ.దొడ్డ. అనంత రామయ్య. పాతూరి. తిరుపతి. దవర్ల. సురేష్. రవీంద్ర చారి. జెలెందర్. మేకల. రమేష్. ముమీన. అనిత. సరస్వతి. వసంత. చంద్రమౌళి.ఆర్టిజన్ కార్మికులు పాల్గొన్నారు.

## ఎంజీఎం హైస్కూల్ లో వైభవంగా సంక్రాంతి సంబరాలు

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 11**

గణపురం (ము) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ప్రకటించిన తరుణంలో చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎంజీఎం హైస్కూల్ యందు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం రంగవల్లి, పతంగి పోటీలు నిర్వహించారు మరియు విద్యార్థులకు భోగి పళ్ళు పోసి రంగ వల్లులతో, హరిదాసులతో, భోగిమంటలతో, వివిధ రకాల నృత్య ప్రదర్శనలు చేస్తూ, గాలిపటాలు ఎగురవేస్తూ పండుగ వాతావరణం నెలకొల్పారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ తెలుగువారి ఆచార వ్యవహారాల సంపద సంక్రాంతి అని, మా విద్యాసంస్థకు విద్యార్థుల తల్లిదండ్రులు పోషక మహాశయులు కావున వారి ఆనందోత్సవాల కోసం రంగవల్లులు,పతంగి పోటీల వంటి వినూత్న కార్యక్రమం చేపట్టి రంగవల్లిలో గెలుపొందిన పాఠశాల పేరెంట్స్ కోడగాని అపర్ణ మొదటి బహుమతి 2116/-, రఘుసాల రమాదేవి రెండవ బహుమతి 1116/-, దుంప ఉమాదేవి, మూడవ బహుమతి 516/-గా వారికి అందజేశారు. తదనంతరం బొమ్మలకొలువు ఏర్పాటు చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్, యాకేష్,తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




## లిటిల్ ఫ్లవర్ హై స్కూల్లో సంక్రాంతి సంబరాలు

**– అలరించిన ముగ్గుల పోటీలు, కైట్ ఫెస్టివల్**

**వరంగల్ సిటీ, జనవరి 11 (ప్రజాజ్యోతి):**

వరంగల్ నగరంలోని రంగశాయిపేటలో గల లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులచే ముగ్గుల పోటీలు మరియు కైట్ ఫెస్టివల్ ను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శేర్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ మకర సంక్రాంతి పండుగ మన తెలుగువారికి ప్రత్యేకమైన పండుగ అని అన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలు మన పండుగలోనే ఉంటాయని పిల్లలకు పాఠశాల స్థాయి నుండే పండగల విశిష్టతలు తెలుపడానికి ఇలాంటి కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. పాఠశాల ఆవరణలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో విద్యార్థినిలు చూడ చక్కని రకరకాల రంగవల్లులతో ముగ్గులు వేశారు. ఆకాశంలోని హరివిల్లు నేలపై పరుచుకున్నట్లుగా చూడ చక్కని చుక్కల ముగ్గులు వేసి అలరించారు. బాలురు సైతం పతంగులు ఎగురవేసి ఆనందోత్సాహాలతో సంక్రాంతి పండుగను జరుపుకున్నారు. ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతి ఎం మణిచందన ( 9వ తరగతి), ద్వితీయ బహుమతి జీ శ్రీప్రియ (10వ తరగతి), తృతీయ బహుమతి నిత్య (6వ తరగతి), ప్రోత్సాహక బహుమతి నాగ హర్షిని (4వ తరగతి) విద్యార్థులు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శేర్ల రజిని, ఉపాధ్యాయులు సలేహా, పూర్ణిమ, కృష్ణవేణి, మానస, తస్లీమ్, శిల్ప, ప్రవీణ్, కృష్ణవేణి, ఫర్హాత్, తులసి తదితరులు పాల్గొన్నారు.



## రంగశాయిపేటలో మహిళల ఆటల పోటీలు

**వరంగల్ సిటీ, జనవరి 11 (ప్రజాజ్యోతి):**

వరంగల్ నగరంలోని రంగశాయిపేట సగర మహిళా సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా శనివారం మహిళలు ఆటల పోటీలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కబడ్డీ, తగ్గఫర్ మొదలైన ఆటలు ఆడి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అంతరించిపోతున్న ప్రాచీన సంస్కృతి సాంప్రదాయాలను నేటి తరాలకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతోనే ఇట్టి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మహిళలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బర్ల అర్చన, కోడిపాక మంజుల, మర్క సునీత, ముసినిపెల్లి జమున, కోడిపాక రమాదేవి, రమ, సోమ స్వప్న, స్వాతి, శ్రీదేవి, రజిత, బర్ల వర్షిని, రాగిణి, రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ వెంకటేశ్వరరావు ఇంటికి ఎమ్మెల్సీ మధుసూదనా చారి



**మహాముత్తారం,జనవరి 11. ప్రజాజ్యోతి**
ములుగుపల్లిలోని తెలంగాణ వెంకటేశ్వరరావు ఇంటికి బిఆర్ఎస్ ఎమ్మెల్సీ, మాజీ స్పీకర్ శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారి రావడం జరిగింది.కాసేపు కుటుంబ సభ్యులు గ్రామస్తులతో ముచ్చటించారు.తన ఇంటికి వచ్చిన మధుసూధనా చారిని తెలంగాణ వెంకటేశ్వరరావు శాలువాతో సత్కరించారు.

## అసాంఘిక శక్తులతో అభివృద్ధికి ఆటంకం

**ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ**



**వెంకటాపురం జనవరి 11 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం అపరిచిత వ్యక్తులు గ్రామాల్లోకి వస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ అన్నారు.కార్డన్ చర్చ్ లో భాగంగా శనివారం వెంకటాపురం మండలంలోని పెంకవాగు గిరిజన గ్రామాన్ని పోలీసులతో కలిసి సందర్శించారు.పల్లెలోని వీధులన్నీ కలదిరిగి ఆదివాసీలతో మమేకమయ్యారు.ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ..మావోయిస్టులు స్వార్థ ప్రయోజనాల కోసం అమాయకుల ప్రాణాలను మందు పాతరలు ఏర్పాటు చేసి బలిగొంటున్నారని అన్నారు.అభివృద్ధికి ఆటంకంగా మారుతున్న శక్తులను పల్లెల్లోకి రాకుండా చూడాలన్నారు.అనుమానిత వ్యక్తులు ఎవరైనా పరిసర ప్రాంతాల్లో సంచరించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు.గ్రామంలోని బడి ఈడు కలిగిన పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు.గ్రామంలోని యువత చదువు,క్రీడలపై ఆసక్తి కలిగి ఉండాలని రెండు వాలిబాల్ కిట్లను పంపిణీ చేశారు.ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని తెలిపారు.నిరుద్యోగ యువత ఉద్యోగ,ఉపాధి రంగాలపై దృష్టి సారించాలన్నారు.గుడుంబా, గంజాయి,జూదం వంటి కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు.చెడు వ్యసనాలకు బానిసైతే జీవితాలతో పాటు కుటుంబాలు నాశనం అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి.కుమార్,ఎస్సై కొప్పుల. తిరుపతిరావు,సిఆర్పిఎఫ్ డిఎస్పి సతీష్,సివిల్ సిబ్బంది, సిఆర్పిఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత అందరి బాధ్యత

**మంగపేట ఎస్ఐ టివిఆర్ సూరి**



**మంగపేట, జనవరి 11(ప్రజాజ్యోతి ):** రోడ్డు భద్రత అందరి బాధ్యత మంగపేట ఎస్ ఐ సూరి అన్నారు.రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా శనివారం మంగపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్నిగ్రామాల ఆటో డ్రైవర్లతో రోడ్డు భద్రతా ప్రమాణాలు, ప్రమాదాల నివారణ చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూరి మాట్లాడుతూ వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. కాబట్టి వాహనం నడిపేట ప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచిం చారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్థదాయకమని, మద్యం తాగి వాహనం నడపవద్దని చెప్పారు. ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సురేష్ , శ్రీకాంత్ , మహేష్, పిఎస్ సిబ్బంది అన్ని గ్రామాల ఆటో యూనియన్ ప్రెసిడెంట్ లు పాల్గొన్నారు.

## వెయ్యి గొంతులు,లక్ష డప్పుల మహాసభను విజయవంతం చేయండి

**– రాష్ట్ర నాయకులు మంద. కుమారు మాదిగ**

**వెంకటాపురం,జనవరి11(ప్రజా జ్యోతి) :**
ములుగు జిల్లా,వెంకటాపురం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం డప్పు కళాకారుల బస్సు యాత్రను రాష్ట్ర నాయకులు మంద.కుమార్ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ముందుగా మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వర్గీకరణకు అనుకూలంగా నినాదాలు చేస్తూ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున డప్పుల దరువులతో ప్రధాన మార్గం వెంట ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ..గత సంవత్సరం ఆగస్ట్1న సుప్రీం కోర్టు ఏడుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పును వెలువరిస్తూ, షెడ్యూలు కులాలను ఏ.బి.సి.డి లుగా వర్గీకరించే అధికారం ఆయా రాష్ట్రా ప్రభుత్వాల పరిధిలో ఉంటుందని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.సుప్రీంకోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వెలువడిన వెంటనే అదే సమయంలో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నిండు సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ చేస్తానని దళితులకు మాట ఇచ్చారని అన్నారు.మాట ఇచ్చి నెలలు గడుస్తున్నా వర్గీకరణ పై జరుగుతున్న జాప్యం వల్లనే మాదిగల సత్తా తెలిపేందుకు ఫిబ్రవరి 7న మహాసభను నిర్వహిస్తున్నామని తెలిపారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద.కృష్ణ మాదిగ పిలుపుమేరకు రాజధాని నడిబొడ్డున వెయ్యి గొంతులు,లక్ష డప్పుల మహాసభకు మాదిగలు,మాదిగ ఉప కులాలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వానికి సిద్ధ శుద్ధి ఉంటే ఫిబ్రవరి 7 కన్నా ముందే ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఉద్యమాన్ని దశలవారీగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మడిపల్లి. శ్యాంబాబు మాదిగ,మండల ఇన్చార్జి వావిలాల.సాంబశివరావు మాదిగ, సీనియర్ నాయకులు గుగ్గిళ్ళ.నరేందర్ మాదిగ,వేల్పుల.మల్లేష్ మాదిగ,మండల అధ్యక్షులు తోకల.శివ మాదిగ, యాసం.మహేష్ మాదిగ,కోగిల.మల్లికార్జున్ మాదిగ,చెన్నం.నరేష్ మాదిగ,వేల్పుల మనోజ్ మాదిగ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అరవింద పబ్లిక్ స్కూల్లో రంగవల్లుల పోటీలు

**వరంగల్ సిటీ, జనవరి 11(ప్రజాజ్యోతి):**



వరంగల్ తూర్పు నియోజకవర్గం 42వ డివిజన్ రంగశాయిపేటలోని అరవింద పబ్లిక్ స్కూల్లో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రిన్సిపాల్ పంచకం రమాదేవి ఆధ్వర్యంలో శనివారం రంగవల్లుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాలైన రంగులతో ముగ్గులను వేసి పాఠశాల ఆవరణాన్ని శోభాయమానం చేశారు. పండుగల విశిష్టతను తెలిపే సందేశాత్మకమైన రంగవల్లులే కాకుండా రకరకాల చుక్కల ముగ్గులు, రథం ముగ్గులు వివిధ రకాల డిజైన్లతో కూడిన ముగ్గులను వేశారు. ఉత్తమ ముగ్గులను వేసిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం బహుమతులు ప్రధానం చేసింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పంచకం నర్సయ్య మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థులు పండుగ విశిష్టతను తెలుసుకునేలా ఇలాంటి చక్కని రంగవల్లులను వేసి తమ సృజనాత్మకతను చాటుకోవడం అభినందనీయం అన్నారు. ప్రతిఏటా ఇదేవిధంగా పాఠశాలలో విద్యార్థులకు రంగవల్లుల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీలు కె అశ్విని, ఏ నర్మద, దివ్యశ్రీ, యాస్మిన్, స్వప్న, రజిత, ఆఫ్రిన్, సిమ్రాన్, సుస్మిత, స్పందన, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆవిర్భావం



**పాలకుర్తి జనవరి 11( ప్రజా జ్యోతి)** ఉద్యమాల గడ్డ చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, షేక్ బందగి ఆశయాలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వస్తే మా బతుకులు బాగు పడతాయని అహర్నిశలు పోరాటం చేసి సాధించుకున్న రాష్ట్రంలో దోచుకొని దాచుకున్న గత పాలకులు తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలు, విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు ఎంతో నష్టపోయారని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆవిర్భావం ఏర్పరచడం జరిగిందని జిల్లా కన్వీనర్ మొలుగూరి యాకయ్య గౌడ్, కో కన్వీనర్ నలమాస రమేష్ తెలిపారు.మండల కేంద్రంలోని కొడకండ్ల క్రాస్ రోడ్ అంబేద్కర్ చౌరస్తా లో శనివారం తెలంగాణ ఉద్యమకారుల సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో జిల్లా కమిటీ, నియోజకవర్గం మండలాల కమిటీ లను ఎన్నుకోవడం జరిగినది. జిల్లా కన్వీనర్ మొలుగూరి. యాకయ్య గౌడ్, కో కన్వీనర్ నలమాస రమేష్ గా నియోజకవర్గ కన్వీనర్ సంగి వెంకన్న యాదవ్, కో కన్వీనర్ మాటూరి యాకయ్య, సంస్కృతి కన్వీనర్ నారగోని ఎల్లయ్య, మండల అధ్యక్షులు అనుముల అంజీరావు, ఉపాధ్యక్షులు మామిండ్ల సోమయ్య (%మీా%), ఐలేశ్ల మార్ కొండయ్య, ప్రధాన కార్యదర్శి మూల ప్రభాకర్, ప్రచార కార్యదర్శి గుగులోత్ దేవ్ సింగ్, ఎడవెల్లి దండయ్య, ప్రభాకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. అనంతరం జిల్లా కన్వీనర్ కో కన్వీనర్ మొలుగూరి యాకయ్య, నలమాస రమేష్ లు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ ఉద్యమకారుల ఎంతో పోరాటం చేశారని, గత ప్రభుత్వం గుర్తించక సమైక్యవాదులకు పెద్దపీట వేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులను గుర్తించి గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి 250 గజాల ఇంటి స్థలం నిర్మాణ ఖర్చు ఇప్పించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రతి ఉద్యమకారులకి 25 వేల పెన్షన్ ప్రకటించాలని కోరారు. ఉద్యమకారులను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మామిడాల. యశస్విని రెడ్డి , నియోజవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ని విజ్ఞప్తి చేస్తున్నా మన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినట్టుగా ఉద్యమకారులని గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల సమస్యలను పరిష్కరిస్తామని సిఎం హామీ

**– సిఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు**

**– ఆదివాసీల సమస్యలపై సిఎంతో సమావేశాన్ని ఏర్పాటు చేసిన మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు**

**– కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్,స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డితో ఆదివాసీల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేసి ఆదివాసీల సమస్యల గురించి క్షుణ్ణంగా ఆదివాసీ ప్రాంతాల సమస్యలు విని తక్షణమే ఆదివాసీ సమస్యల పరిష్కారందిశగా అడుగులు వేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసిన సిఎం రేవంత్ రెడ్డికి శనివారం కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా పైడాకుల అశోక్ మాట్లాడుతూ..ఆదివాసీల ఆపద్బాంధవుడు సిఎం రేవంత్ రెడ్డి అని ఆదివాసీ సంఘాల నేతలతో,ప్రజా ప్రతినిధులబేటిలో ఆదివాసీ రాయి కేంద్రాల భవన నిర్మాణాలకు పూర్తి నివేదిక అందజేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారని అన్నారు. అలాగే తెలంగాణ ఉద్యమ సమయంలో ఆదివాసీలపై పెట్టిన కేసులను ఎత్తి వేయాలని,అలాగే ఆదివాసీ ప్రాంతాల్లోని రవాణా,సాగు, తాగునీటి సమస్యలను పరిష్కరిస్తామని,ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపాన్ని స్మృతి వనంగా మార్చాలని సిఎం చెప్పినట్లు తెలిపారు. అమరవీరుల కుటుంబాలకు ఇందిరమ్మఇండ్లు మంజూరు చేయాలని,ఆదివాసీ విద్యార్థుల కోసం ప్రత్యేక స్టడీ సర్కిల్,విదేశాల్లో చదువుకునే ఆదివాసీ విద్యార్థులకు ఉపకార వేతనాలు మంజూరు చేస్తాం అని,ప్రత్యేక డ్రైవ్ తో ఇందిరా జలప్రభ బోర్లు చేయిస్తానని,కేస్లాపూర్ జాతరకు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తామని తెలిపినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే మంజూరైన బిఈడి టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి తగిన చర్యలు తీసుకుంటామని, ఆదివాసీలకు ప్రత్యేక ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని,రోడ్లు, రవాణా సమస్యలను, ఆదివాసీల విద్య,ఉద్యోగ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.పేద ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా సిఎం ప్రజా పాలన కొనసాగిస్తున్నారని అన్నారు.వెనుకబడిన తరగతుల వారికి అండగా నిలబడుతూ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు జనాభా దామాషా ప్రకారం అందించాలని తపన పడుతున్న మహోన్నత నేత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు.

# వైధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు




**– పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ బి రవీంద్ర నాయక్**

**– వరంగల్ జిల్లా ఆరోగ్య సిబ్బందితో సమీక్ష సమావేశం**

**వరంగల్ సిటీ, జనవరి 11 (ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా ఐఎంఏ హాల్ నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అధ్యక్షతన వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో ఐఎంఏ హాల్ వరంగల్ నందు శనివారం సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ బి రవీంద్ర నాయక్ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ హైదరాబాద్ సమావేశమును ఉద్దేశించి ప్రోగ్రాం అధికారుల నుండి నివేదికలు తెలుసుకొని జిల్లాలో నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యక్రమాలపై, చేయవలసిన సేవలపై, ఉద్యోగుల పాత్ర పై, విశ్లేషణాత్మకంగా వివరించడం జరిగినది. ముందుగా సామాజిక ఆరోగ్య అధికారుల పాత్ర వారు సమాజానికి, తోటి ఉద్యోగ బృందంతో సమన్వయముగా పనిచేయడంలో సంతృప్తికరంగా లేదని దానిని సరిదిద్దుకొని జాతీయ, రాష్ట్రీయ, ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ తన పరిధిలోని సిబ్బందిని ప్రోత్సహించి ,తగిన ఫలితాలు రాబట్టాలని వివరించినారు. వైద్య ఆరోగ్యశాఖలో మాతా శిశు సంరక్షణ ,సంక్రమిత వ్యాధులు అసంక్రమిత వ్యాధులు , ఇమ్యునైజేషన్, లెప్రసీ ,టీబి ,మొదలగు కార్యక్రమాలలో ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు అందిస్తున్న సేవలకు అదనంగా సూపర్వైజర్ సిబ్బంది సమన్వయ పరుచుకోవడంలో విఫలమవుతున్నారని తెలిపినారు. వారు వారి విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు ఉంటాయని వివరించినారు. లెప్రసీ కార్యక్రమం గురించి సిబ్బంది అందిస్తున్న సేవలు గురించి మిగతా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా మాస్ మీడియా ద్వారా ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్ మరియు బిహేవియరల్ కమ్యూనికేషన్ ద్వారా ప్రజలను ఆరోగ్య సమస్యలకు గురికాకుండా చేయడానికి జిల్లా ఉప మాస్ మీడియా అధికారి ద్వారా సిబ్బంది సమన్వయ పరచుకొని ప్రజలలో అవగాహన కల్పించాలని కోరినారు. జిల్లాలో ప్రజలు ఆర్థికపరంగా, ఆరోగ్యపరంగా, నష్టపోకుండా వైద్య ఆరోగ్య సేవలు అందిస్తూ, ప్రజలలో మంచి సేవ చేస్తున్న సేవకులుగా గుర్తింపు పొందాలని తెలిపినారు. గతంలో కోవిడ్ 19 సమయములో మన సేవల విలువ తెలుసు, ఇప్పుడు అంతకంటే రెట్టింపు సేవలందించాలని కోరినారు. డాక్టర్ బి సాంబశివరావు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి అందరము సమన్వయంతో పని చేస్తామని, మీరిచ్చిన సూచనలను సిబ్బందికి వివరించి ఉన్నత ఫలితాలు రాబట్టి ఆరోగ్య జిల్లాగా మారుస్తామని తెలిపినారు. కార్యక్రమం అనంతరం వివిధ క్యాడర్ల సిబ్బంది డి హెచ్ గారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమములో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ పద్మశ్రీ ,డాక్టర్ రవీందర్, డాక్టర్ విజయ్ కుమార్, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ మోహన్ సింగ్ వైద్యాధికారులు ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ నర్సింహారెడ్డి డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఇన్చార్జి డిపిహెచ్ఎన్ఓ జ్ఞాన సుందరి ,ఎస్ ఓ విజయలక్ష్మి ,డి పీ ఎంవోస్ ,సిబ్బంది పాల్గొన్నారు.



# మచ్చలేని రామచంద్రుడుపై బురద చల్లడం తగదు

**ఎదుగుదలను చూసి మతిభ్రమించి మాట్లాడుతున్నారు....**

**– కాంగ్రెస్ సీనియర్ నాయకులు శీలం శ్రీనివాస్**

**డోర్నకల్ జనవరి 11 (ప్రజాజ్యోతి)..** డోర్నకల్: ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే రామచంద్రనాయక్ రాజకీయ ఎదుగుదలను ఓర్వలేని కొందరు చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు శీలం శ్రీనివాస్ యాదవ్ ప్రజా జ్యోతి ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల్లో ఆయన ప్రతిష్టను దిగజార్చుటకు కుట్ర పూరితమైన ప్రయత్నాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.మోసం చేసే సాంస్కృతి ఆయనది కాదని మండిపడ్డారు .కుట్రలు, కుతంత్రాలు,మోసాలు చేసేదెవరో ప్రజలకు తెలుసన్నారు.నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్న ప్రజా ప్రతినిధిపై ఉద్దెర మాటలు మాట్లాడి పాపులర్ అవ్వలనుకోవడం అవివేకమని హితవు పలికారు.ఎమ్మెల్యేగా రామచంద్రనాయక్ గెలుపొందిన నాటి నుంచి పనిగట్టుకొని విషం చిమ్ముతుండడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.గత పాలనలో నోరు మెదపకుండా కుక్కిన పేనుల కిమ్మునున్న స్వార్థపరులు నేడు అవాకులు, చవాకులు పేలుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే రామచంద్రనాయక్ రాజకీయంగా ఎదగకుండా చేస్తున్న కుట్రలను,



మాటలను ప్రజలు నిశ్చితంగా గమనిస్తున్నారని అన్నారు.ప్రజల చేతిలో మరోసారి పరాభావం తప్పదని హెచ్చరించారు.

# పార్టీ లైన్ దాటితే కఠిన చర్యలు ఉంటాయి

**– స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలి**

**– కార్యకర్తల మధ్య విభేదాలు ఉంటే అధిష్ఠానం దృష్టికి తీసుకురావాలి**

**– కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలని, కార్యకర్తల మధ్య విభేదాలు ఉంటే అధిష్ఠానం దృష్టికి తీసుకురావాలని, పార్టీ లైన్ దాటితే కఠిన చర్యలు ఉంటాయని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజల మధ్య ఉండాలని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా పైడాకుల అశోక్ మాట్లాడుతూ..ప్రజా ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకోవాలని,మండల అధ్యక్షులు కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని అన్నారు.గ్రామాల్లో చిన్న సమస్యలు ఉంటే గ్రామంలో కూర్చొని పరిష్కరించాలి. అంతే తప్ప బయట ఎక్కడ కూడా మాట్లాడవద్దని హితవు పలికారు.కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని అన్నారు.పంచాయతీ రాజ్ స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క ఆదేశాలను తప్పక పాటించాలని ఆదేశించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయడం కోసం అందరూ సమన్వయంతో పని చేయాలని,కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిష్ఠానం అనుమతులు లేకుండా ఎలాంటి ప్రెస్ మీట్ లు పెట్టవద్దని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు గుర్రాలకే టికెట్లు ఉంటాయని అన్నారు. సీనియర్లు,జూనియర్లు అందరూ కలిసికట్టుగా పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు.

# మాంటిస్సోరి ప్రైమ్ స్కూల్ 3వ వార్షికోత్సవాలు





**హసన్ పర్తి, జనవరి-11(ప్రజాజ్యోతి):**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65పరిధిలోని ఎల్లాపూర్ గ్రామ సమీపం లోని మాంటిస్సోరి ప్రైమ్ స్కూల్ 3వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. తొలుత విద్యార్థుల మార్చ్ ఫాస్ట్ నడుమ పాఠశాలకు చేరుకున్న ఎమ్మెల్యే నాగరాజుకి యాజమాన్యం వారు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికి అనంతరం విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే చైర్మన్, అధ్యక్షులు డైరెక్టర్స్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. స్కూల్ చైర్మన్ డైరెక్టర్లు ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజుని బహుమతి ప్రధానం చేసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ విద్యార్థుల ఖర్చు వ్యయంతో మాంటిస్సోరి స్కూలుకు పంపడం ఆ పిల్లలు యొక్క కలలను వారి యొక్క సహకారాన్ని చేసుకోవడానికి ఎంతో మంది తల్లిదండ్రులు తమ శక్తినంత కృషి చేసి వారిని ప్రైవేట్ స్కూల్లో పంపించి ఒక మంచి ఎడ్యుకేషన్ అందిస్తున్న ఒక మాంటిసోరీస్ స్కూల్లో చాలా ధన్యవాదములు చాలా చక్కగా ఉంది పేరు మాంటిసోరిసే అంటే బహుశా ఈ పేర్లు గొప్పతనం లర్నింగ్ అండ్ కోలాబరేటివ్ ప్లే అంటే చాలా చక్కనైన ఈ యొక్క స్కూల్ పేరుతో ఈ విజయ పరంపర ప్రారంభమైంది ఇల్లందు నుండి ప్రారంభం చేసిన అని చెప్పారు ఆనందంగా వ్యక్తం చేస్తున్నాను వారి పిల్లలు ఇక్కడ చదువుతున్నారని నేను భావిస్తున్నాను అందరి సహకారంతో అందరి ఆశీర్వాదంతో నేను ఎమ్మెల్యేగా గెలవడం నా యొక్క గెలుపులో మొదటి రోజే చెప్పాను నేను ఎక్కువ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ మెడికల్ అండ్ హెల్త్ అగ్రికల్చర్ తర్వాత డెవలప్మెంట్ చేస్తాను నేను గెలిసిన మొదటి రోజు లోనే చెప్పాను తప్పనిసరిగా ఆ దిశగా పోతున్నాం ప్రతి ప్రభుత్వ పాఠశాల, హాస్టల్ కూడా నేను తనిఖీ చేస్తూ వెళ్తూ బడుగు బలహీన వర్గాల పిల్లల అన్ని వసతులు కల్పిస్తూ వారికి అండగా ఉంటూ ప్రైవేట్ స్కూల్స్ తో పోటీపడుతూ గవర్నమెంట్ స్కూల్స్ కూడా ఇప్పుడు ముందుకు వస్తున్నాయి చాలా సంతోషం. గతంలో ప్రభుత్వ పాఠశాల వ్యవస్థ ఆ యొక్క ఉపాధ్యాయుడు అదే గ్రామంలో ఉండేవాడు వారి పిల్లలను అదే స్కూల్లో చదివించేవాడు తన జ్ఞానాన్ని సంపదను అంత కూడా ఆ స్కూల్లో చదివే విద్యార్థుల కోసం వెచ్చించేవాడు ఎలాంటి బీసీజాలలకు లేకుండా ఎలాంటి కాన్ఫిడెన్స్ అంటే పిల్లలకు తన యొక్క మొత్తం ఉన్న నాలెడ్జ్ అంతా తన కొడుకుకు ఎంత ప్రాధాన్యత ఇస్తాడో మిగతా పిల్లలకు కూడా అంత గొప్ప వ్యక్తి ఉపాధ్యాయ వృత్తి అలాంటి వ్యవస్థ నుండి దూరం వెళ్ళిపోయాము అన్నారు. గ్లోబలైజేషన్ లో పోటీ పడాలంటే ఇంగ్లీష్ అనేది చాలా ముఖ్యం డెవలప్మెంట్ చేసుకోవడం ఇక్కడున్న ఇన్స్టిట్యూషన్ లో చూస్తుంటే ఈ యొక్క ప్రాంతం అంతా కూడా చక్కటి వాతావరణంతో మొదటిగా మనం ఎంట్రెన్స్ లో ఎంటర్ కాగానే పిల్లలు వారి యొక్క మార్చ్ ఫాస్ట్, థాంక్స్ డిస్ప్లేన్ చాలా చక్కగా ఉంటుంది అన్నారు. మన పిల్లలు అమ్మాయిలు, అబ్బాయిలు చాలా చక్కటి భరత నాట్యం సాంప్రదాయంగా మన యొక్క శివపార్వతుల నాట్యం చాలా బాగా అనిపించింది.. కావున తల్లిదండ్రులను తప్పనిసరిగా వారికి కేటాయించవలసిన సమయం కేటాయించి వారితో మీరు తప్పనిసరిగా స్కూల్లో జరిగే కార్యక్రమాలు వారు చదివే చదువు వారు నేర్చుకునే విధానం చేసే విధానం నడవడిక అన్నిట్లో కూడా మీరు భాగస్వాములు కావాలని నేను వేదిక మీద మీ అందరిని తల్లిదండ్రులు ఎంత పెద్ద ఎత్తునవచ్చారు కాబట్టి నేను ఒకసారి మీ అందరికీ కూడా గుర్తు చేస్తున్నా. ఎందుకంటే మీరు ఇంటికి వచ్చేసరికి చాలా టీవీ ఎలక్ట్రానిక్ మీడియా చాలా పవర్ ఫుల్ అయిపోయింది దయచేసి నేను తల్లిదండ్రులకు చేసే విజ్ఞప్తి పిల్లల వారి భవిష్యత్తులో మంచి ఒక మంచి ఒక పొజిషన్ కి వచ్చే వరకు పూర్తి బాధ్యత తీసుకోవాలని ఈ సభాముఖంగా ఉపాధ్యాయులను ఉపాధ్యాయులందరిని కూడా నేను విజ్ఞప్తి చేస్తున్న పిల్లలను వారి యొక్క ఎమోషనల్ అంటే కొందరు ఫిజికల్లీ ఎమోషనల్ అయితారు కొందరు మెంటల్ ని ఎమోషనల్ ఇద్దరూ కొందరు సోషల్ అవేర్నెస్ ఉంటారు కాబట్టి వీళ్ళందర్నీ కలిపి ఇదొక దేవాలయం లాంటిది ఈ యొక్క ఇంత మంచి ఒక వృక్షం కింద వస్తున్న పిల్లలు ఈ అట్మాస్ఫియర్ లో పిల్లలు బాగు చేసే మీపైన ఎంతో గురుతారమైన బాధ్యత ఉందని గుర్తు చేస్తున్నా అలాగే స్వామి వివేకానందుడ గారిని గుర్తు చేస్తూ ఒక విషయం ఒక మంచి భవిష్యత్తు గల పిల్లలు ఒక భావితరానికి ఒక మంచి వ్యక్తులను చెప్పాడు. దేశ భవిష్యత్తు తల్లిదండ్రులు మీపైన అపారమైన నమ్మకంతోని అపారమైన గౌరవంతోనే మీ దగ్గరికి మీ హాస్టల్లో వేస్తున్నారు. కాబట్టి పిల్లలు మంచిగా ఒక సొసైటీకి అందించవలసిన బాధ్యత మీది అని తెలియజేస్తూ స్కూల్స్ యజమానియానికి నేను నా హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ అలాగే పిల్లలకు, తల్లిదండ్రులకు ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ మీ అందరూ కూడా మీ పిల్లల భవిష్యత్తు భావితరాలకు వారు అనుకున్న కోరికలు అన్ని కూడా సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్న అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ జోస్ నేదుముద్దన్, స్కూల్ అధ్యక్షులు గంధ్ర సుధాకర్ రెడ్డి, డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు పిల్లల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు..

## లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**హసన్ పర్తి,జనవరి-11(ప్రజాజ్యోతి):**



సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉంటుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శనివారం హనుమకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు హసన్ పర్తి మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ సంబంధించిన 26 మంది లబ్ధిదారులకు 26 లక్షల 3వేల 16 రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు ఎంతో అండగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం నిలుస్తుందని తెలిపారు. ఈ పథకం తెలంగాణ ప్రభుత్వం ద్వారా నేరుగా లబ్ధిదారులకు అందుతుందన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం తో రాష్ట్రంలోని ఎంతో మంది పేద కుటుంబాలకు ఆడపిల్లల పెండ్లి భారం తగ్గిందని పేర్కొన్నారు..రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా పథకం ద్వారా ఏడాదికి 12వేలు అందిస్తుందని, ప్రభుత్వం జనవరి 26 తర్వాత కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తామన్నారు... రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.... ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్ తంగేళ్లపల్లి తిరుపతి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు తోకల లక్ష్మారెడ్డి,ఎల్ఐసి వెంకన్న, మదన్ గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు జోరిక పూల, బత్తుల స్వాతి,కనపర్తి కిరణ్, పొన్నాల రఘు, వీసం సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా బంక సరళ సంపత్

**హసన్ పర్తి,జనవరి-11(ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా 2వ సారి ఎన్నికైన బంక సరళ - సంపత్ యాదవ్ నేడు హనుమకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయం నందు గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజుగారికి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది... అనంతరం ఎమ్మెల్యే గారు జిల్లా అధ్యక్షురాలు బంక సరళ గారినీ శాలువాతో సత్కరించి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో హసన్ పర్తి మండలం మహిళా అధ్యక్షురాలు జోరిక పూల ఉపాధ్యక్షురాలు బత్తుల స్వాతి, జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ సభ్యులు బొల్లు లలిత, తెల్లా సుగుణ, సోమ కరుణశ్రీ, ఎలుక సుగుణ, ఇందిరా, బాస్య మౌనిక, రజిత లహరి, ఇమ్మడి ఝాన్సీ రాణి, సుజాత పాటు తదితరులు పాల్గొన్నారు..






## ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్‌పై

# దుష్ప్రచారం తగదు

**- జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ళూరి గంగాధర్**

**డోర్నకల్ జనవరి11 (ప్రజాజ్యోతి)...** ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ కు ప్రజల్లో వస్తున్న మంచి పేరును చూసి కొంతమంది ఓర్వలేక కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ళూరి గంగాధర్ తెలిపారు. శనివారం డోర్నకల్ పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ డాక్టర్ రామచంద్రనాయక్ కాంగ్రెస్ అధిష్టానం వద్ద ఉన్న మంచి పేరుని చూసి ఓర్వలేని కొందరు మూరు%లు వారిపై బురద జల్లె ప్రయత్నం చేస్తున్నారు. ఎమ్మెల్యేగా గెలిచాక భూదందాలు చేస్తున్నాడని పుకార్లు రేపుతూ కావాలని వక్ర బుద్ధితో దుష్ప్రచారం చేస్తున్నారు.డాక్టర్ రాంచందర్ నాయక్ పై బురద జల్లే ప్రయత్నం మానుకోవాలని ఎమ్మెల్యేగా డాక్టర్ రామచంద్రనాయక్ గెలిచిన తర్వాత నుండి కొంతమంది పనిగట్టుకొని మరి దుష్ప్రచారం చేస్తున్నారని త్వరలోనే వారికి సరైన గుణపాఠం చెబుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. గత 20 సంవత్సరాల నుండి డాక్టర్ రామచంద్రనాయక్ రాజకీయాల్లో ఉన్నా ఆయన ఎలాంటి వ్యక్తిత్వం ఎలాంటి మనిషి అనేది డోర్నకల్ నియోజకవర్గ ప్రజలందరికీ బాగా



తెలుసునని, రాజకీయంగా దెబ్బ తీసే విధంగా చెడ్డ పేరు వచ్చే లాగా కుట్ర చేస్తున్నారని తాళ్ళూరి గంగాధర్ ధ్వజమెత్తారు. భూదందాలకు పాల్పడుతున్నాడని సోషల్ మీడియాలో కావాలని దుష్ప్రచారం చేశారు. రెవెన్యూ అధికారులను సంప్రదించకుండా పూర్తి స్థాయిలో విచారణ జరుపకుండా డాక్టర్ రామచంద్రనాయక్ పై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటామని, వారిపై త్వరలోనే పోలీసులకు ఫిర్యాదు చేస్తానని తాళ్ళూరి గంగాధర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తుల రాజు, మానుకోట జిల్లాయూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కంచర్ల అభిలాష్ ,అనంతుల ఉపేందర్ గౌడ్, మానుకోట జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ బుల్లెట్ వెంకట్, డోర్నకల్ మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సపావత్ శ్రీధర్, మైనార్టీ ఉపాధ్యక్షులు యండి అశ్వక్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి వంశీ,నజిర్, రామారావు, యడమ కంటి రవి,అఖిల్, సురేష్,ఎ ెంకన్న,రాంలాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.